**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ : 17.11.2025** **సమయం : 13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. సౌదీ అరేబియాలో ఈ తెల్లవారుజామున జరిగిన బస్సు ప్రమాదంలో హైదరాబాద్ కు చెందిన పలువురు మక్కా తీర్థ యాత్రికులు మరణించారు. ప్రమాద సమాచారం కోసం హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు చేశారు.
2. మీడియా సంస్థలు నిర్మాణాత్మక పాత్ర పోషిస్తూ జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి CP రాధాకృష్ణన్ కోరారు.
3. రాష్ట్ర కేబినెట్ ఈ మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సెక్రటేరియేట్లో జరగనున్న మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై కీలక నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు.
4. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిపోయాయి. దీంతో చలి తీవ్రత పెరిగింది.

……………………………………………………………

**మక్కా ప్రమాదం :**

ఈ తెల్లవారుజామున మక్కా నుండి మదీనాకు వెళ్తున్న ప్రయాణీకుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పలువురు భారతీయ ఉమ్రా యాత్రికులు మరణించి ఉంటారని భావిస్తున్నారు. ప్రాథమిక నివేదికల ప్రకారం, ఈ సంఘటన భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 1.30 గంటల ప్రాంతంలో ముఫ్రిహాత్ అనే ప్రదేశంలో జరిగింది. మహిళలు, పిల్లలు సహా బాధితులు హైదరాబాద్‌కు చెందిన వారని ప్రాథమిక నివేదికలు

సూచిస్తున్నాయి. ఈ బృందం తమ ఆచారాలను పూర్తి చేసుకుని మక్కా నుండి మదీనాకు తిరిగి వస్తున్న సమయంలో జరిగింది. సౌదీ అరేబియాలోని మదీనాలో భారతీయ పౌరులు మరణించిన ప్రమాదంపై విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ విచారం వ్యక్తం చేశారు. రియాద్‌లోని రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్ ఈ ప్రమాదంలో ప్రభావితమైన భారతీయులు, కుటుంబాలకు పూర్తి మద్దతు ఇస్తున్నాయని డాక్టర్ జైశంకర్ సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు.

- NSD

**యాడ్ ప్రమాదం :**

సౌదీ అరేబియాలో భారతీయ యాత్రికులతో వెళుతున్న బస్సు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ రోజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులో ఉన్న చాలా మంది ప్రయాణికులు హైదరాబాద్ కు చెందినవారని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయని ముఖ్యమంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. బస్సు ప్రమాదంలో బాధితుల వివరాలను తెలుసుకోవాని ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డిజిపిని ఆదేశించారు. బస్సులో ప్రయాణించిన హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తుల సంఖ్య గురించి కూడా ముఖ్యమంత్రి ఆరా తీశారు. తక్షణ సహాయ చర్యలు తీసుకోవడానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ, సౌదీ రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులను ఆదేశించారు. ఢిల్లీలోని ప్రధాన కార్యదర్శి మరియు రెసిడెంట్ కమీషనర్ కూడా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులతో సంప్రదిస్తున్నారు. హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో 79979 59754, 99129 19545 నంబర్లతో కంట్రోల్ రూం ఏర్పాటు చేయబడింది. అదనంగా, సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదానికి సంబంధించి ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో కంట్రోల్ రూం ను కూడా ఏర్పాటు చేశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లోని కంట్రోల్ రూం కాంటాక్ట్ నంబర్లు 98719 99044, 99583 22143 మరియు 96437 23157.

**సౌదీ ప్రమాదం:**

సౌదీ అరేబియాలో యాత్రికులతో ఉన్న బస్సు ప్రమాదానికి గురి కావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని. అందులో హైదరాబాద్ వాసులు కూడా ఉన్నారని సమాచారం అందింది. పూర్తి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, DGP లను అదేశించారు. కేంద్ర విదేశవ్యవహారాల శాఖ, సౌదీ రాయబార కార్యలయం అధికారులతో మాట్లాడాలని సూచించారు. అవసరమైతే తగిన సహాయక చర్యలు చేపట్టాలనీ అదేశించారు. కాగా, సౌదీ లో జరిగిన బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు తగిన సమాచారాన్ని, సహాయ సహకారాలనూ అందించేందుకు హైదరాబాద్ లోని సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ సెంబర్లను ఏర్పాటు చేశారు. నంబర్లు ... 79979 59754 , 99129 19545 పై సమాచారాన్ని కోరవచ్చు.

- ఎంఎస్ఎల్

**బండి సంజయ్ :**

సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ఘోర ప్రమాదంలో 42 మంది భారతీయులు మరణించిన సమాచారం తెలిసి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే సౌదీ ప్రభుత్వంతో మాట్లాడుతున్నారని అన్నారు.

**బండి సంజయ్ కుమార్....... బైట్**

( కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి )

కరీంనగర్

**పొన్నం :**

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. మృతుల్లో హైదరాబాద్ వాసులు ఉన్నారని సమాచారం తెలుసుకొని సౌదీ అరేబియా లో ఉన్న ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ వినోద్, వైస్ చైర్మన్ భీమ్ రెడ్డిలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నారై కమిటీ తో సమన్వయం చేసుకుంటూ

వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మృతులకు ప్రగాడ సంతాపం ప్రకటించారు.

పీఎస్

**సంతాపం :**

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజ నర్సింహ, పొన్నం ప్రభాకర్ వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధితుల కుటుంబాలకు తోడుగా నిలబడుతుందని, అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తుందని వారు తెలిపారు.

పీఎస్

**సౌదీ సంతాపం :**

ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన మక్కా యాత్రికులకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ ప్రమాదంలో పలువురు తెలంగాణ వాసులు మరణించడం పట్ల. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధ్యక్షులు కె. చంద్రశేఖర్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కూడా ఈ ప్రమాదంపై ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

పీఎస్

**వాతావరణం**

రాష్ట్రంలో చలి పెరిగింది. ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిపోయాయి. నిన్న రాష్ట్రంలోనే అత్యల్పంగా ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ యు మండలంలో 7.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా ఈరోజు 7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. జిల్లాలోని 15 మండలాల్లో 12 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు చలికి ఇబ్బందులు పడుతున్నారు. అటు.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాయంత్రం 6 గంటల నుంచి చల్లని గాలులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. జిల్లాలో సరాసరి కనిష్ట ఉష్ణోగ్రత 8.6 నమోదయ్యింది. రానున్న రోజుల్లో

సాధారణం కన్నా మూడు నుంచి నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసింది.

**ఆర్ఎస్ఎస్ :**

హిందూ సమాజాన్ని సంఘటితంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆర్ ఎస్ ఎస్ సహ ప్రాంత ప్రచారక్ కల్వగురి ప్రభుకుమార్ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

సిరిసిల్ల

**ర్యాలీ :**

ప్రధాని నరేంద్ర మోడీ 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నారని మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు అన్నారు. ఈరోజు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఏక్తా ర్యాలీ ని ఎంపీ రఘునందన్ రావు ప్రారంభించారు.

సిద్దిపేట

**సర్దార్ :**

సర్థార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా యూనిటీ మార్చ్ నిర్వహిస్తున్నామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో యూనిటీ మార్చ్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై యూనిటీ మార్చ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

కరీంనగర్

**ఉపరాష్ట్రపతి :**

మీడియా సంస్థలు నిర్మాణాత్మక పాత్ర పోషిస్తూ జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఉపరాష్ట్రపతి CP రాధాకృష్ణన్ కోరారు. ప్రస్తుత డిజిటల్, సోషల్ మీడియా యుగంలో నకిలీ వార్తలు, తప్పుడు సమాచార వ్యాప్తిని అరికట్టాల్సిన అవసరం ఉందని ఉద్బోధించారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన మొదటి రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో ప్రసంగిస్తూ, విలువ ఆధారిత జర్నలిజంలో రామోజీరావు చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. తెలంగాణ ముఖ్యమంత్రి A. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రామోజీ ఫిల్మ్ సిటీని హైదరాబాద్ లోని నాల్గో అద్భుతంగా అభివర్ణించారు. ముఖ్యంగా జర్నలిజం, సినిమా రంగాల్లో "రామోజీ" బ్రాండ్ వారసత్వాన్ని నిలబెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల మద్దతు ఇస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, రామోజీ రావు ప్రజల సమస్యలకు మద్దతు ఇచ్చారని అన్నారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ రామోజీ రావును రానున్న తరాలకు నిజమైన ప్రేరణగా ఆయన అభివర్ణించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, కె. రామ్ మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రులు బండి సంజయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

-----MSL

**జూపల్లి :**

సామాజిక రుగ్మతలను రూపుమాపి, ప్రజల్లో పరివర్తన తీసుకొచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం 'ప్రభాత భేరి' పేరిట చేపట్టిన వినూత్న ప్రయత్నానికి అపూర్వ స్పందన లభించింది. సామాజిక రుగ్మతలపై ప్రజల్లో చైతన్యం, అవగాహన పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కవులు, రచయితలు, కళాకారుల నుంచి కోరిన కథలు, కవిత్వం, పాటలు, సృజనాత్మక రచనలకు పలువురు ఎంట్రీలు పంపించారు. ఈ కార్యక్రమం పురోగతి, అందిన ఎంట్రీల స్థాయి, తదుపరి చర్యలపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నిన్న బేగంపేటలోని టూరిజం ప్లాజాలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చిన రచనల్లో

అత్యుత్తమమైన, ప్రభావవంతమైన, సందేశాత్మక రచనలను మూల్యాంకనం చేసే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి జూపల్లి అధికారులను ఆదేశించారు. సంక్రాంతి లోగా ఈ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పీఎస్

**పాల పంపిణీ :**

ములుగు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు పైలెట్ ప్రాజెక్ట్ కింద పాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి జిల్లా కేంద్రంలో ప్రారంభించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఇండియన్ బ్యాంక్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...

**బైట్ – సీతక్క**

ములుగు

**దామోదర**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయం లోని తన కార్యాలయంలో మెడికల్ టూరిజంపై ఈ ఉదయం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష లో హెల్త్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జెడ్ చోంగ్తు , టూరిజం ఎండీ వల్లూరి క్రాంతి, ఫామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పీఎస్

**కేబినెట్ :**

రాష్ట్ర కేబినెట్ ఈ మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సెక్రటేరియేట్లో జరగనున్న మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై కీలక నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టత లేకపోవడం, కోర్టులో కేసు పెండింగ్ ఉండడం, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని

కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉంది.

డెస్క్

**సజ్జనార్ :**

హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో సినీ పెద్దలు భేటీ అయ్యారు. అగ్ర కథానాయకులు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్‌రాజు ఈ భేటీలో పాల్గొన్నారు.

డెస్క్